హనుమనాయక్‌కు ఘన నివాళి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 5 : సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ హనుమనాయక్ శుక్రవారం మృతి చెందాడు. సేవాలాల్ సేన నాయకులు, పుర ప్రముఖులు, ప్రజా సంఘం నాయకులు ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జాతీయ కమిటీ నాయకులు సంజీవనాయక్, అంగోత్ రాంబాబు, ధరావత్ వెంకన్ననాయక్, గుగులోత్ నందులాల్, మోతీలాల్, సురేశ్, బాలు, లింగ్యా, స్రవంతి, దేవి, భీముడు పాల్గొన్నారు.

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న సేవాలాల్ సేన నాయకులు

7న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

డోర్నకల్, ఏప్రిల్ 5: 2024-2025 విద్యా సంవత్సరానికి 6 నుంచి 10వ తరగతి వరకు ప్రవేశ పరీక్షను ఏప్రిల్7న నిర్వహించనున్నట్లు చిల్కోడు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణబాను శుక్రవారం తెలిపారు. 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, 7,8,9,10 తరగతులకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. విద్యార్థులు వెబ్‌సైట్‌లో హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం, లింగ్యాతండ(3) గ్రామ కాపురస్తులగు శ్రీ/శ్రీమతి బాదావత్ పద్మ, భర్త: జగిత్య, నివాసం: గ్రామము: లింగ్యాతండ (3), మండలం కురవి, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ గిఫ్ట్ డస్తావేజు నెం. 9408/2024, తేది: 15-03-2024, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం, లింగ్యతండ (3) గ్రామ పంచాయితి పరిధిలోని ఇంటి నెం. 6-166/T (Assessment No. 1443), విస్తీర్ణం: 242 చ.గ.లు సమము 202.34 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: బాదావత్ లాలు గారి గృహము, పడమర: బాదావత్ పాండ్య గారి గృహము, ఉత్తరం: లావుడ్య భద్రమ్మ గారి స్థలం & దాత మగత స్థలం, దక్షిణం: గ్రామ పంచాయితి రోడ్డు.

తేది: 05-04-2024,

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wardens (Female)-4, Telecallers-2, Attractive Salary for deserved candidates. Contact: SUVIDYAA Jr. College, for girls, Nakkalagutta, HNK, Cont: 8885599155, 8885599166, NTW-323235

★Wanted Agents, Associates Franchise throughout Telangana for Abroad Medical College Admission. 8881116865 / 8881115253. NT-311882

HMDA & RERA PLOTS

★3-5 సంవత్సరాలలో Future City బీబీనగర్‌లో 200 ఎ॥ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456. NT-320386

PLOT FOR SALE

★HMDA Approved Affordable Plots for Sale Near AIIMS, Bibi Nagar, 160 to 200 Sq.yds. Contact: 6300623310, 6302061711. NT-721

ఆదిత్య శ్రీ రియాల్టర్స్ & డెవలపర్స్

★మీకు సంబంధించిన ఖాళీ స్థలాలను గానీ, ఇళ్ళ స్థలాలను గానీ, వ్యవసాయ స్థలాలను గానీ మాకు డెవలప్‌మెంట్‌కి ఇవ్వండి మీరు ఆశించినంత పొందండి సంప్ర: 9394326111, 7981174745. NTW-323036

FLAT FOR SALE

★Ready to move: 3BHK Flats for Sale, 1900 Sft. @ Medipally Near Warangal Highway. Contact: 6300623310, 6302061711. NT-719

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

నాడు కళ కళ

4 ఏప్రిల్ 2023లో జలకళతో జయపురం చెక్‌డ్యాం

నేడు వెలవెల

2024 ఏప్రిల్ 4న నీళ్లు లేక ఎండిపోయిన చెక్‌డ్యాం

వట్టిపోయిన ఆకేరు..

- కేసీఆర్ పాలన సస్యశ్యామలం
- సరిగ్గా ఏడాది క్రితం ఏప్రిల్ 4న కాళేశ్వరం జలాలతో కళ కళ
- ప్రస్తుతం చుక్కనీరు లేక వెలవెల

నర్సింహులపేట ఏప్రిల్ 5 : కేసీఆర్ ఎంతో ఇగురంతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసింది. తొమ్మిదేళ్ల కాలంలో ఎక్కడా కరువన్నదే లేకుండా కాల్వల ద్వారా గోదావరి జలాలు రావడంతో రైతులు ఏటా రెండు పంటలు పండించారు. వాగులు నిండుగా పారి భూగర్భ జలాలు గణనీయంగా పెరిగాయి. మండు వేసవిలో సైతం చెక్‌డ్యాంలు మత్తడి దుంకి పంటలతో పాటు పశుపక్ష్యాదులకు నీటి కొరత ఉండేది కాదు. కానీ, ఏడాదిలోనే ఎంత మార్పు వచ్చింది. నాడు 2023 ఏప్రిల్ 4న ఎస్సారెస్పీ ద్వారా వచ్చిన కాళేశ్వరం జలాలతో నర్సింహులపేట మండలం జయపురం గ్రామ శివారు ఆకేరువాగుపై నిర్మించిన చెక్‌డ్యామ్ మత్తడి దుంకింది. నీటిలో బాతులు, ఇతర పక్షులు ఆటలాడుకుంటూ సేదతీరాయి. వాగు పరిసరాల్లో వేసిన పంట పొలాలకు పుష్కలంగా నీరంది పుట్లకొద్దీ ధాన్యం పండింది. సరిగ్గా ఏడాదికి 2024, ఏప్రిల్ 4 ఇదే రోజున చెక్‌డ్యాం వెలవెలబోతున్నది. పశుపక్ష్యాదులు తాగేందుకు కూడా చుక్కనీరు లేకుండా ఎండిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పై నుంచి నీళ్లు రాకపోవడంతో వాగు మొత్తం వట్టిపోయింది. దీంతో వాగును నమ్ముకుని వరి సాగు చేసిన రైతులు ఎండిపోయిన పంటలను పశువులకు మేతగా వదిలేశారు.

ఫలితాల విడుదల

హనుమకొండ చౌరస్తా ఏప్రిల్ 5 : కాకతీయ విశ్వవిద్యాలయం డిగ్రీ (బీఏ/బీకాం/బీఎస్సీ/బీబీఏ/హానర్స్/వొకేషనల్) మొదటి, మూడు, ఐదో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్ విడుదల చేశారు. మొదటి సెమిస్టర్ పరీక్షల్లో 24.41 శాతం, మూడో సెమిస్టర్ పరీక్షల్లో 30 శాతం, ఐదో సెమిస్టర్ పరీక్షల్లో 44.45 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. వివరాలకు www.kakatiya.ac.in వెబ్‌సైట్‌లో సంప్రదించాలని పరీక్షల నియంత్రణ అధికారి నరసింహాచారి తెలిపారు. రిజిస్ట్రార్ మల్లారెడ్డి, రామచంద్రం, తిరుమలాదేవి, రాధిక పాల్గొన్నారు.

కానూరి వర్ధంతి సభను విజయవంతం చేయాలి

పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీశైలం

కొత్తగూడ, ఏప్రిల్ 5 : అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు కానూరి వెంకటేశ్వర్‌రావు వర్ధంతి సభ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో ఈనెల 10న బయ్యారంలో నిర్వహించనున్నట్లు పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీశైలం తెలిపారు. శుక్రవారం కొత్తగూడ మండలం స్థానిక సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పాలడుగుల కృష్ణ స్మారక భవనంలో యాదగిరి, యుగేంధర్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కానూరి వెంకటేశ్వర్‌రావు 'చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా, కొయ్యరా కోతలు మొనగాడా'.. అంటూ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ద్వారా గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమాన్ని ఉర్రూతలూగించినట్లు తెలిపారు. 10 ఏప్రిల్ 2015న ఆయన అమరుడయ్యాడని, ఈ నెల 10న నిర్వహించనున్న వర్ధంతి సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవులపల్లి మంగన్న, పిన్నింటి నారాయణరెడ్డి, ముత్తన్న, పోతుగంటి లక్ష్మయ్య, రాయపూరి కొమురయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీశైలం

డోర్నకల్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



ఇనుగుర్తి : బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సంఘం సభ్యులు

ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

పాల్గొన్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, ఎమ్మెల్యే మురళీనాయక్

మదర్‌థెరిసా సెంటర్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

తొర్రూరు : జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

మహబూబాబాద్, ఏప్రిల్ 5 : బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని శుక్రవారం జిల్లాకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్, కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షుడు గణపురపు అంజయ్య జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సింగ్ మాట్లాడుతూ... జగ్జీవన్ రామ్ అట్టడుగు స్థాయి వర్గంలో జన్మించి, ఒక్కో మెట్టుపై ఎదుగుతూ దేశానికి ఉప ప్రధానిగా పని చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్‌లో కార్మిక, రక్షణ, రైల్వేశాఖ మంత్రిగా పనిచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహబూబాబాద్ అర్బన్ అధ్యక్షుడు గణపురపు అంజయ్య, న్యాయవాది దర్శనం రామకృష్ణ, బోడ లక్ష్మణ్, రాందాస్, ఎడ్ల రమేశ్, నాజర్, ప్రసాద్‌నాయక్ పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొర్రూరు : బాబు జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఉత్సవ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని పాలకేంద్రం వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తి దాయకమన్నారు. దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన గొప్ప దార్శనికుడు బాబూజీ అన్నారు. నవ భారత నిర్మాణానికి ఆయన అలుపెరగని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, ఎన్నమనేని శ్రీనివాసరావు, కుర్ర శ్రీనివాస్, గుండాల నర్సయ్య, కాలునాయక్, జనార్దన్‌రాజు, జైసింగ్, ఉపేందర్ మాదిగ, రాయిశెట్టి వెంకన్న, నిర్వాహణ కమిటీ బాధ్యులు సోమారపు ఐలయ్య, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తిలో ..

ఇనుగుర్తి : మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ సెంటర్‌లో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పప్పుల వెంకన్న ఆధ్వర్యంలో శుక్రవారం జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఆయ న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

డోర్నకల్‌లో..

డోర్నకల్ : డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీబీసీ కాలనీ 6వ వార్డులో బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ టీ సంధ్యారాణి, మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, కౌన్సిలర్ జనార్దన్ పాల్గొన్నారు.

కేసముద్రంలో..

కేసముద్రం : అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కేసముద్రం మండల కేంద్రంలో జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు రవి, మందుల కృష్ణమూర్తి, పందుల సంజీవ తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో..

గూడూరు: మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో వీరస్వామి కార్యాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

గార్లలో..

గార్ల: బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని సీపీఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని నెహ్రూసెంటర్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కందునూరి శ్రీనివాస్,వంగూరి రాములు, నాగరాజు పాల్గొన్నారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేటలో శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి డిప్యూటీ తహసీల్దార్ సైదులు పూలమాల వేసి నివాళులర్పించారు.

నెల్లికుదురులో..

నెల్లికుదురు : మండలంలోని మునిగలవీడు గ్రామంలో శుక్రవారం బాబు జగ్జీవన్‌రావు జయంతిని సీపీఎం మండల నాయకుడు ఇస్సంపల్లి సైదులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, ముత్తయ్య, వెంకన్న, పవన్, సంగీత తదితరులు పాల్గొన్నారు.

నర్సింహులపేటలో..

గూడూరు ఎంపీడీవో కార్యాలయంలో..

గార్ల : జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు

ఒకరిద్దరు పార్టీని వీడడం వల్ల నష్టమేమీ లేదు

మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విద్యాసాగర్

డోర్నకల్, ఏప్రిల్ 5 : ఒకరిద్దరు పార్టీని వీడినంత మాత్రాన బీఆర్ఎస్‌కు నష్టమేమీ లేదని, డోర్నకల్ మున్సిపల్ చైర్మన్ వీరన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ కోటి లింగం, మాజీ జడ్పీటీసీ సత్తిరెడ్డి పార్టీని వీడినా నష్టమేమీ లేదని మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కత్తెరశాల విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం డోర్నకల్ పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు ఖాయమన్నారు. మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ దయతో అనేక పదవులు అనుభవించి, కాంట్రాక్ట్‌లు తీసుకొని ఆర్థికంగా బలపడి తల్లిలాంటి పార్టీకి వెన్నుపోటు పొడిచినట్లు తెలిపారు. కమ్యూనిస్టు పార్టీలో ఉన్న మున్సిపల్ చైర్మన్ వీరన్నను చేరదీసి ఆర్థికంగా ఆదుకొని, కన్న కొడుకులా భావించి ఎంపీటీసీ, వైస్ఎంపీపీ, పార్టీ మండల అధ్యక్షుడు, టౌన్ అధ్యక్షుడు, మున్సిపల్ మొదటి చైర్మన్‌గా, అతడి భార్యకు ఎంపీపీగా అవకాశం కల్పిస్తే నమ్మక ద్రోహం చేయడం సరికాదన్నారు. అలాగే సత్తిరెడ్డిని జడ్పీటీసీ, మండల అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. అదేవిధంగా టీడీపీలో ఉన్న కోటిలింగాన్ని సర్పంచ్‌గా, మున్సిపల్ వైస్ చైర్మన్‌గా, ఆయన భార్యను జడ్పీటీసీగా నిలబెట్టి గెలిపించిన బీఆర్ఎస్‌ను వీడడం ఎంత వరకు సమంజసమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తేజావత్ సంధ్యారాణి, పోటు జనార్దన్, బోరగళ్ల శరత్ బాబు, బీఆర్ఎస్ నాయకులు తేజావత్ రమేశ్, కొత్త వీరన్న, కాల యశోధర్ జైన్, కందుల మధు పాల్గొన్నారు.

ప్రజలకు తాగునీరు అందించాలి

అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో

బావిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో

మహబూబాబాద్, ఏప్రిల్ 5 : వేసవి కాలంలో ప్రజలకు క్రమం తప్పకుండా తాగునీరు అందించాలని అదనపు(స్థానిక సంస్థలు) కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని గుండాలగడ్డ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని ఓపెన్ బావులను ఆయన పరిశీలించి మాట్లాడారు. భూగర్భ జలాలు అడుగంటాయని, మిషన్ భగీరథ, స్థానిక నీటి వనరుల ద్వారా ప్రజలకు తాగునీరు అందించాలన్నారు. రిపేర్‌లో ఉన్న భగీరథ పైపులైన్లకు వెంటనే మరమ్మతు చేయించాలని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట కార్యదర్శులు స్పందన, ఉపేందర్ యాదవ్ ఉన్నారు.

మసీదు వద్ద పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

మసీదులను శుభ్రంగా ఉంచాలి

- మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి
- పారిశుధ్య పనుల పరిశీలన

మహబూబాబాద్, ఏప్రిల్ 5 : మున్సిపాలిటీ పరిధిలోని మసీదుల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన 9వ వార్డు పరిధి బీసీకాలనీ సమీపంలోని మసీదు వద్ద పారిశుధ్య పనులు, 10వ వార్డు పరిధిలో వీరారం తండా వద్ద నూతనంగా నిర్మిస్తున్న డైనేజీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమాల్లో వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, 9వ వార్డు కౌన్సిలర్ బానోత్ హరిసింగ్, 10వ వార్డు కౌన్సిలర్ భూక్యా శ్రీను, మార్నేని రఘు, కిరణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నర్సింహులపేట, ఏప్రిల్ 5: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ టేకుల సుశీల అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీను శుక్రవారం తెలిపారు. ఎంపీటీసీలు, కార్యదర్శులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలన్నారు.

బయ్యారంలో కవాతు చేస్తున్న పోలీసులు

ఎన్నికల కోడ్‌ను పాటించాలి

బయ్యారం, ఏప్రిల్ 5 : ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని పాటించాలని ఎస్సై మౌలానా అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బయ్యారం మండల కేంద్రంలో పోలీస్ సిబ్బందితో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది అనిల్, రాము, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బద్రీనారాయణ కుటుంబాన్ని పరామర్శిస్తున్న డీఈవో, ఉపాధ్యాయులు

పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడికి పరామర్శ

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 5 : టీఎస్ పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రీనారాయణ తండ్రి సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, ఉపాధ్యాయులతో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విత్తనాల సుధాకర్, సదయ్య, మురళీధరస్వామి, హల్యానాయక్, రాంజీనాయక్ పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ కల్పన, మాజీ సర్పంచ్ మంజుల

దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు

ఎంపీపీ బొమ్మరబోయిన కల్పనా యాదవ్, మాజీ సర్పంచ్ మంజుల

పెద్దవంగర, ఏప్రిల్ 5 : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వైస్ ఎంపీపీ బొమ్మరబోయిన కల్పనయాదవ్, మాజీ సర్పంచ్ మంజుల అన్నారు. శుక్రవారం మండలంలోని అవుతాపురం గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో వెలపాటి సులోచనాదేవి సహకారంతో ఆమె భర్త వెలపాటి రాంరెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. చలివేంద్రాన్ని బాటసారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధులు శైలజ, శోభారాణి, దాతలు సులోచనాదేవి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.